# కీర్తనలు ౨౩

1. యెహోవ నా కాపరి నాకు లేమి కలుగదు.
2. పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు.
3. నా ప్రాణమునకు ఆయన సేద తీర్చుచున్నాడు తన నామమునుబట్టి నీతిమార్గములలో నన్ను నడిపించుచున్నాడు.
4. గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడై యుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను అదరించును.
5. నా శత్రువులయెదుట నీవు నాకు భోజనము సిద్ధ పరచుదువు నూనెతో నా తల అంటియున్నావు నా గిన్నె నిండి పొర్లుచున్నది.
6. నేను బ్రదుకు దినములన్నియు కృపా క్షేమములే నా వెంట వచ్చును చిరకాలము యెహోవ మందిరములో నేను నివాసము చేసెదను.

R 5653